అద్భుతం.. రామప్ప దేవాలయం

- చుంచుఎర్రగుడిలోని ఆలయం అబ్బుర పరిచే శిలా సంపదకు నెలవు
- ఆలయం చుట్టూ చుంచుగా రాయి
- సరిగమలు పలికే స్తంభాలు ప్రత్యేకత
- నేటి నుంచి ఉత్సవాలు



పూజలందుకుంటున్న స్వామివారు, చుంచుఎర్రగుడిలోని పురాతన రామప్ప దేవాలయం

కృష్ణగిరి: మండలంలోని చుంచుఎర్రగుడి గ్రామంలో అబ్బుర పరిచే శిలా సంపదకు నెలవుగా విరాజిల్లు తోంది రామప్ప దేవాలయం. కాలగర్భంలో కలిసిపోయే ప్రమా దంలో ఉన్న ఈ ఆలయాన్ని వైఎస్సార్‌సీపీ పాలనలో జీవనోద్ధరణకు పూనుకు న్నారు.

శ్రీకృష్ణదేవరాయుల కాలంలో ఈ ఆలయం నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. ఆలయం చుట్టూ రాయిని చుంచుగా తయారు చేయడంతో గ్రామానికి చుంచుఎ

శ్రీకృష్ణదేవరాయుల కాలంలో నిర్మాణం..

ర్రగుడి అని పేరు వచ్చింది. రాయిని చుంచుగా మల చిడం, స్తంభాలు సరిగమల రాగాలు పలుకు తుండటం ఇక్కడి ప్రత్యేకత.

నేటి నుంచి ఉత్సవాలు..

రామలింగేశ్వరస్వామి దేవా లయంలో ఈనెల 26వ తేదీన మహాశివరాత్రిని పురస్కరిం చుకుని రామలింగేశ్వర స్వామి, పార్వతీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించను న్నారు. అదే రోజు మధ్యాహ్నం రాష్ట్ర స్థాయి హోమ్ టీమ్స్ పురుషుల కబడ్డీ పోటీలు నిర్వహిస్తారు. రాత్రి దేవాలయ ఆవరణలో భజన పోటీలు ఏర్పాటు చేశారు. గురువారం తెల్లవారు జామున స్వామి, అమ్మవార్లకు కల్యాణం జరిపించి ఉత్సవమూర్తులను గ్రామంలో ఊరేగించనున్నారు. మధ్యాహ్నం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు ఉంటాయని, గెలుపొందిన వృషభాల యజమాను లకు వరుసగా రూ.40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు, రూ.5వేలను అందజే యనున్నట్లు నిర్వాహకులు వివరించారు.

బ్రహ్మగుండం తిరుణాలకు ఏర్పాట్లు పూర్తి

- వెల్దుర్తి నుంచి ఉచిత బస్సుల సౌకర్యం


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి హనుమంతరావ్, నిర్వాహకుడు బొమ్మన రాజశేఖర్ రెడ్డి

వెల్దుర్తి: పట్టణానికి 4కి.మీల దూరంలో వెలసిన మహిమాన్విత శైవ క్షేత్రం బ్రహ్మగుండంలో నేటి నుంచి జరుగనున్న తిరుణాల ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం జాగరణ, కళ్యాణం, రథోత్సవం, బండలాగుడు పోటీలకు దాదాపు లక్ష మంది భక్తులు వచ్చే అవకాశముండ డంతో తగు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ రామాంజనేయులు, నిర్వాహకుడు బొమ్మన రాజశే ఖర్ రెడ్డి తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు, భక్తుల తొక్కిసలాటకు తావివ్వకుండా కళ్యాణం వీక్షించేందుకు మూడు ఎల్‌ఈడీ స్క్రీ న్‌లను ఏర్పాటు చేశామన్నారు. భక్తుల కోసం వెల్దు ర్తి నుంచి ఉచిత బస్సుల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కళ్యాణ మంటపం ఎదురుగా 24 గంటల సేవలతో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఏ చిన్న అవసరం, సమాచారం కోసమైనా పోలీసు కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని, అత్యవసర సహాయానికి 9121101118, 9121101114 నంబ ర్లలో సంప్రదించాలని సీఐ మధుసూధన్ రావ్, ఎస్‌ఐ అశోక్ తెలిపారు.

ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య


విరుపాపురంలో మాట్లాడుతున్న ఏఓ శివశంకర్

హాలహర్వి: భూమి కలిగిన ప్రతి రైతు విశిష్ట సం ఖ్య కోసం నమోదు చేసుకోవాలని మండల వ్యవ సాయాధికారి శివశంకర్ సచించారు. మంగళ వారం మండలంలోని విరుపాపురం, బిలేహాల్ గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలు స్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రైతు లకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడీ)ను ఆధార్‌కార్డు తరహాలో రైతు లకు అందిస్తుందన్నారు. ఈ కార్డును కలిగిన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలు, రాయితీలు, ఎరువుల రాయితీలు, పంటలబీమా, పంటలకు కనీస మద్దతు ధర తదితర సేవలు అందుతాయన్నారు. పట్టాదారు పాసు పుస్తకం లేదా వన్‌బీ, ఆధార్ జిరాక్స్, ఆధార్ నంబర్‌కు లింక్ అయిన ఫోన్ తీసుకుని రైతుసేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు.

గట్టుకు నిప్పు.. చెట్లకు ముప్పు!


చిప్పగిరి సమీపంలో కాలిపోయిన మొక్కలు


నేమకల్లు సమీపంలో రోడ్డు పక్కన వ్యాపిస్తున్న మంటలు

చెట్లు జీవకోటి మనుగడకు ఆధారం. అలాంటి చెట్లు రైతుల అవగాహనా రాహిత్యం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా దూరమయ్యే పరిస్థితి నెలకొం ది. మండలంలో గుంతకల్లు- ఆలూరు ప్రధాన రహదారికి ఇరువైపులా జతీయ ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటారు. వీటికి చుట్టూ కంచే ఏర్పాటు చేయలేదు. అయితే పంట కోతలు ముగిసిన తరువాత పలువురు రైతులు తమ పొలాల గట్లకు నిప్పు పెడుతుండటంతో మం టలు వ్యాపించి చెట్లు మొత్తం కాలి బూడిదవుతున్నాయి. చెట్ల ఉపయోగాలు, వాటి సంరక్షణపై రైతులకు సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని వాహన దారులు, ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు. –చిప్పగిరి

బాల్యం నుంచే సమగ్రాభివృద్ధి జరగాలి


మాట్లాడుతున్న ఎంఈవో-2 రామవెంకటేశ్వర్లు

తుగ్గలి : పిల్లల సమగ్రాభివృద్ధి బాల్యం నుంచే జర గాలని ఎంఈఓ-2 రామ వెంకటేశ్వర్లు, సీడీపీఓ లలిత అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ‘జ్ఞానజ్యోతి’ కార్యక్ర మంపై ఆరు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ మంగ ళవారం ముగిసింది. ప్రీ స్కూల్ చిన్నారులకు మరిం త మెరుగైన విద్యా బోధన అందించాలనే సత్సంక ల్పంతో ప్రభుత్వం సర్టిఫికెట్ కోర్సు శిక్షణ ఇచ్చింద న్నారు. రీసోర్స్ పర్సన్లుగా చంద్ర మోహన్, భాస్క ర్‌రెడ్డి, వరలక్ష్మి, త్రివేణి వ్యవహరించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ అంబిక పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

చిప్పగిరి: మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భగా అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన చార్టులను, విద్యా సామగ్రిని జిల్లా కో ఆర్డినే టర్ నాగరాజు పరిశీలించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసూన, కార్యకర్తలు బాల రంగమ్మ, రమణమ్మ, అన్నపూర్ణ, హరిత తది తరులు పాల్గొన్నారు.

వాల్మీకులు ఏకం కావాలి


నినాదాలు చేస్తున్న వీఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామాంజినేయులు

ఆలూరు రూరల్: వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబి తాలో చేర్చేందుకు చేస్తున్న పోరాటంలో వాల్మీకు లందరూ పార్టీలకు అతీతంగా ఏకం కావాలని వీఆ ర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామాంజినేయులు పిలు పునిచ్చారు. స్థానిక ఇండోర్ స్టేడియం ఆవరణలో మంగళవారం వీఆర్పీఎస్ తాలూకా అధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ.. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చా లనే అంశంపై మార్చి 3న కర్నూలు కలెక్టర్ కార్యాలయ ముట్టడికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని వాల్మీకి సంఘాలు, పార్టీలకు అతీతంగా వచ్చి జయప్రదం చేయాలని కోరారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వాల్మీ కులకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఆర్పీఎస్ మండల అధ్యక్షుడు వరుణ్ నాయకులు వెంకటేష్, వీరేష్, నాగేంద్ర, శివ, అంజినయ్య తది తరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం

ఆస్పరి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరా టం కొనసాగిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అన్నారు. మంగళవారం మండలంలోని బిల్లేకల్లు గ్రామంలో సీపీఐ జెండాను ఆవిష్కరిం చారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరి ష్కారం కోసం సీపీఐ ఎన్నో పోరాటాలు చేసింద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, వాటిని వ్యతిరే కిస్తూ పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపుని చ్చారు. హంద్రీ నీవా ద్వారా ఆస్పరి మండలంలో ఉన్న చెరువులను నింపాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు విరుపాక్షి, ఉరుకుందప్ప, హను మంతు, రమేష్, శ్రీనివాసులు, శివన్న పాల్గొన్నారు.

గ్యాస్ డోర్‌డెలివరీ చార్జీలు నియంత్రించాలి

పత్తికొండ రూరల్ : గ్యాస్ సిలిండర్లు వినియోగదా రులకు అందించేందుకు డోర్ డెలివరీ చార్జీల పేరుతో ఒక్కో సిలిండర్‌కు రూ.50 నుంచి రూ.60వ రకు వసూలు చేస్తున్నారని సీపీఎం పార్టీ నాయ కులు ఆర్డీఓ భరత్‌నాయక్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. సీపీఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 15 కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి చార్జీలు వసూలు చేయరాదని కలెక్టర్‌లు ఆదేశాలు జారీ చేసినా.. గ్యాస్ ఏజెన్సీలు లెక్కచేయకుండా వసూళ్లకు పాల్పడుతున్నార న్నారు. గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుని అద నపు చార్జీలను నియంత్రించాలని కోరారు. కార్యక్ర మంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

హొళగుంద: గ్రామంలో పారిశుద్ధ్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని హొళగుంద మేజర్ గ్రామ పం చాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ అన్నారు. మంగ ళవారం ఆయన వైఎస్సార్‌సీపీ నాయకుడు పంపా పతితో కలిసి స్థానిక 5వ వార్డు, దేవమ్మ ఆలయ వీధి తదితర కాలనీల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. కాలనీలోని అన్ని వీధుల్లో చెత్త తొలగిం చి, డ్రైనేజీలను శుభ్రం చేయించి, మురుగునీరు తొలగింపు తదితర పనులను చేపట్టారు.

ఏపీజీబీ ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలి

హాలహర్వి: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు(ఏపీజీ బీ) ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగిం చాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కె.పి.నారాయణస్వామి, మండల కార్యదర్శి కె.కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారు వారు హాలహరి ్వలోని ఏపీజీబీ బ్యాంకు ఎదుట ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు గ్రామీణ బ్యాంకులను విలీనం చేసి ఒకే రాష్ట్రస్థాయి బ్యాంకుగా ఏర్పాటు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సరైనది కాదన్నారు. విలీనం అనంతరం బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉండాలి అనే విషయానికి వచ్చినప్పుడు గతంలో అనుసరించిన విధానాన్నే అనుసరించాలన్నారు.

వీఆర్ఏ కుటుంబాన్ని ఆదుకోవాలి

మద్దికెర : అవుకు మండలం ఉప్పలపాడు వీఆర్ఏ తలారి రాముడు 24వ తేదీ రీసర్వే విధులు నిర్వ హిస్తుండగా విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడని, అతని కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అం దించాలని వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు దామోదర్ డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ హుస్సే న్‌సాహెబ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రీ భూసర్వేకు సంబంధించిన పరిక రాలు ఎత్తుగా వుండడంతో విద్యుత్ తీగలు తగలడం తో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. కార్యక్రమం లో వీఆర్ఏలు అరన్న, విజయలక్ష్మి, మస్తాన్, పులి కొండ, బాషా పాల్గొన్నారు.

నేడు శివపార్వతుల కల్యాణోత్సవం

ఆలూరు: మండలంలోని శైవక్షేత్రాలను మహాశివరా త్రిని పురస్కరించుకొని ప్రత్యేకంగా అలంకరిం చారు. మండలకేంద్రంలోని కోటవీధిలో వెలసిన భీమలింగేశ్వరస్వామి ఆలయం ఆవరణలో బుధ వారం రాత్రి 12.30 గంటలకు శివపార్వతుల కల్యా ణోత్సవం నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

నేటి నుంచి ఉమామహేశ్వరస్వామి తిరునాల

కృష్ణగిరి: మండల పరిధిలోని లక్కసాగరం గ్రామం లో గురువారం నుంచి రెండు రోజులపాటు ఉమా మహేశ్వరస్వామి తిరునాలను ఘనంగా నిర్వహిం చనున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు పీ.లక్ష్మిరెడ్డి, పీ.రామకృష్ణారెడ్డి మంగళవారం తెలి పారు. బుధవారం ఉదయం వేదపండితుల ఆధ్వ ర్యంలో స్వామికి రుద్రాభిషేకం, మంగళహారతి, సాయంత్రం ప్రదోష పూజలు, రాత్రి 8 గంటల నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు పూజలు, నందికోలు సేవ నిర్వహిస్తున్నట్లు వెల్లడిం చారు. గురువారం ఉదయం 7.16 నుంచి 8.45 గంటలలోపు మేష లగ్నంలో స్వామి కళ్యాణోత్సవం , అనంతరం ప్రభోత్సవం ఉంటుందన్నారు. సాయంత్రం రథోత్సవం, పల్లకీ ఉత్సవాన్ని నిర్వ హించడం జరుగుతుందన్నారు. రాత్రి చెక్కభజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలలకు చేయూత


స్కూల్‌కు కంప్యూటర్ అందజేస్తున్న గోల్డ్ మైనింగ్ కంపెనీ ప్రతినిధులు

తుగ్గలి : ప్రభుత్వ పాఠశాలలకు జియోమైసూర్ సర్వీసెస్ గోల్డ్ మైనింగ్ ప్రైవేటు కంపెనీ చేయూతనిస్తోంది. కంపెనీ సేవా కార్యక్రమాల్లో భాగంగా పగిడిరాయి ప్రాథ మిక పాఠశాలకు మంగళవారం కంప్యూటర్, ప్రింటర్, 135 బెంచీలు, సీసీ కెమెరాలు, క్రీడా పరికరాలను కంపెనీ డైరెక్టర్ మానసరంజన్, పీఆర్వో రామ్మోహన్‌రెడ్డి అందజేశారు. ఇప్ప టికే పగిడిరాయి, జొన్నగిరి పాఠశాలల్లో అవ సరమైన మౌలిక వసతులు కల్పించామన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం


నగదును ఆలయ కమిటీకి అందిస్తున్న దృశ్యం

ఆలూరు రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో భాగం గా మండలంలోని పెద్దహోతూరు గ్రామంలో కందారమ్మ ఆలయ నిర్మాణానికి రూ.30 వేలు విరాళం ప్రకటించిన ఆలూరు సహకారం సం ఘం మాజీ చైర్మన్ సౌమ్యరెడ్డి మాట నిలబె ట్టుకున్నారు. మంగళవారం పెద్దహోతూరు గ్రామానికి చెందిన ఆమె అనుచరులు కల్లబావి వీరేష్, మీనప్ప, రంగన్న, వీరేష్ చేతుల మీదుగా నగదును ఆయల కమిటీ నిర్వాహ కులు అందించారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చర్యలు


విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ దిలీప్‌కుమార్

ఆలూరు: విద్యార్థులు ఈవ్‌టీజింగ్‌లకు పాల్ప డినట్లు తేలితే చట్టపరంగా చర్యలు తీసుకో వాల్సి వస్తుందని ఆలూరు ఎస్‌ఐ దిలిప్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం కర్నూలు– బళ్లారి రోడ్డు సమీపంలో రాఘవేంద్ర డిగ్రీ కళా శాలలో విద్యార్థులకు ఈవ్‌టీజింగ్ దుష్పరిణా మాలు, సైబర్ నేరాల అప్రమత్తతపై అవగా హన కల్పించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ.. విద్యా ర్థులు తల్లి దండ్రులను దృష్టిలో ఉంచుకుని సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బం ది పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

కృష్ణగిరి: బీసీ కార్పోరేషన్ రుణాలు ఇంట ర్వ్యూల కోసం నిరుద్యోగులు తరలివచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మం గళవారం ఎంపీడీఓ మోహన్‌కుమార్ ఆధ్వర్యం లో కటారుకొండ, ఆలంకొండ, లక్కసాగరం గ్రామ పంచాయతీలకు సంబంధించి జోన్ ఏపీజీబీ బ్యాంక్ అధికారులతో కలిసి ఇంట ర్వ్యూలు నిర్వహించారు. బ్యాంక్ పరిధిలో 210 మంది దరఖాస్తుల చేసుకోగా ఇంటర్వ్యూ లకు 146మంది హాజరైనట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ రామస్వామి, బ్యాంక్ అధి కారులు పాల్గొన్నారు.


ముగిసిన ఇంటర్వ్యూలు

వెల్దుర్తి: బీసీ రుణాల కోసం దరఖాస్తు చేసు కున్న అభ్యర్థులకు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఇంటర్వ్యూలు పూర్త య్యాయి. ఎంపీడీఓ సుహాసిని ఆధ్వర్యంలో వెల్దుర్తి, రామళ్లకోట, గోవర్ధనగిరి, కలుగొట్ల గ్రామాల ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, ఏపీజీ బీ, సిండికేట్ బ్యాంక్‌ల ప్రతినిధులు ఇంట ర్వ్యూలు చేశారు. మండలానికి 59 యూనిట్లు కేటాయించగా 865 దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీఓ తెలిపారు.

కొండప్పస్వామి ఉత్సవాలు

మద్దికెర : మండల పరిధిలోని ఎం.అగ్రహారం – మద్దికెర గ్రామాల మధ్య వెలసిన అవధూత కొండప్ప స్వామి ఉత్సవాలు నేటి నుంచి మూడు రోజులు పాటు వైభవంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నిర్వా హకులు పక్కీరమ్మ, పక్కీరప్ప తెలిపారు. 26న మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, రాత్రి జాగరణ తదితర కార్య క్రమాలు, 27న సాయంత్రం రథోత్సవం ఉం టుందన్నారు.

నిరుపయోగంగా జనరేటర్



కృష్ణగిరి: మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జనరేటర్ నిరూపయోగంగా ఉంది. కార్యాలయాల్లో 5 కేవీ సామర్థ్యం కలిగిన జనరేటర్ 2010లో ఏర్పాటు చేశారు. దీనికి ఎలాంటి కనెక్షన్ ఇవ్వకపోవడంతో 15 ఏళ్లుగా ఉపయోగం లేకుండా పడి ఉంది. అధి కారులు పట్టించుకోకపోవడంతో రూ.లక్షల విలువ చేసే జనరేటర్ వృథాగా ఉంచడంపై పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

మహా శివరాత్రికి ఆలయాలు ముస్తాబు


గిరిగెట్లలో ముస్తాబైన శివాలయం

తుగ్గలి : మహా శివరాత్రి వేడుకలకు శివాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ఆల యాలకు వచ్చే భక్తుల కోసం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం వేకువజాము నుంచే శివాలయాల్లో విశేష పూజలు ప్రారంభం కానున్నాయి. గిరిగెట్ల, ముక్కెల్లలో రాత్రి నందికోల ఉత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. 27న చెన్నంపల్లిలో పార్వతీపరమేశ్వరుల కళ్యాణం, రథో త్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. బోడబండ పుణ్య క్షేత్రంలో వెలసిన తిమ్మగురుడు, పక్కీరప్పస్వాముల తిరునాల ఉత్స వాలు ర్వహిస్తుండటంతో ఆలయ ధర్మకర్తలు కనికి రెడ్డి సుదర్శనరెడ్డి, అప్పా వేణుగోపాల్ భక్తుల ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం స్వామి రథోత్సవ వేడు కలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

19 ఏళ్లుగా అన్నదానం..

మద్దికెర మండలం మదనంతపురం గ్రామానికి చెం దిన హైదరాబాద్ పసుల శ్రీరాములు, ఈరమ్మ దం పతులు బోడబండ పక్కీరప్పస్వామి ఆలయంలో తిరునాలకు వచ్చే భక్తులకు ఏటా అన్నదాన కార్య క్రమం నిర్వహిస్తున్నారు. స్వామి కృపతో 19ఏళ్లుగా అన్నదాన కార్యక్రమం చేస్తూ వస్తున్నట్లు దాతలు తెలిపారు. ఆ మేరకు ఆలయం వద్ద దాతలు ఏర్పా ట్లను సిద్ధం చేసుకుంటున్నారు.

మాళె మల్లేశ్వరస్వామి ఆలయం సిద్ధం


ముస్తాబైన హొళగుంద మాళె మల్లేశ్వర స్వామి (ఈశ్వరస్వామి) ఆలయం

హొళగుంద: మహా శివరాత్రి వేడుకలకు ఆల యాలు ముస్తాబయ్యాయి. మండల కేంద్రంలోని ముదేగౌడ్ మఠం వద్ద చాలాకాలంగా ఎవరు పట్టించుకోకుండ ఉన్న మాళె మల్లేశ్వరస్వామి (ఈశ్వరస్వామి) ఆలయాన్ని మూడేళ్ల క్రితం భక్తులు చందాలు వేసుకుని అభివృద్ధి చేశారు. ఈ ఏడాది ఆలయాన్ని ముస్తాబు చేసి శివరాత్రి ఉత్స వాలకు సిద్ధం చేశారు. అదేవిధంగ హొళగుం దలోని పెద్దకొండపై వెలసిన మ్యాగల సిద్ధప్పకు భక్తులు తరలి వెళ్లి పూజలు నిర్వహించి చుట్టూ పక్కల గ్రామాలకు కనిపించేలా గండాదీపాన్ని వెలిగించనున్నారు.

రేపు ముద్దటమాగిలో ఉచ్చాయోత్సవం

మండల పరిధిలోని ముద్దటమాగి గ్రామంలో ఈ నెల 27న సిద్దలింగేశ్వరస్వామి ఉచ్చాయోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలి పారు. ఉత్సవంలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం అశేష భక్త జనా ల మధ్య ఉచ్చాయాన్ని లాగుతామని చెప్పారు.

కూటమి నాయకుల దౌర్జన్యం


కూటమి నాయకులు కూలదోసిన చిన్న బండి

వెల్దుర్తి: పట్టణంలోని రామళ్లకోట రోడ్డులో ఉన్న వైన్ షాపు ముందు బండిపై చిన్నపాటి హోటల్ నిర్వహించుకుంటున్న వెల్దుర్తికి చెందిన కిట్టుపై కూటమి నాయకులు దౌర్జన్యం చేశారు. స్థలం తమదంటూ ఆదివారం గొడవ పడ్డారు. మంగ ళవారం ఏకంగా బండిపై, నిర్వాహకుడిపై దాడికి పూనుకున్నారు. వైన్‌షాపు ముందున్న బైక్‌లను తోశారు. ఆటోలో కూర్చున్న అల్లుగుండుకు చెం దిన యువకుడిపై దాడికి పూనుకున్నారు. బాధి తులు పోలీసులను ఆశ్రయించడంతో ఏఎస్‌ఐ బాలకృష్ణ ఘటనాస్థలికి చేరుకుని విచారించారు. విచారించి కూటమి నాయకుల దౌర్జన్యాలు అరిక ట్టాలని స్థల యజమానులు, వైన్‌షాప్ నిర్వాహ కులు, ప్రజలు కోరుతున్నారు.

దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభం


పూజలు చేస్తున్న గ్రామపెద్దలు

హొళగుంద: గజ్జహళ్లి గ్రామంలోని చావిడిలో వెలిసిన దేవమ్మ దేవి ఆలయ నిర్మాణానికి గ్రామపె ద్దలు, గ్రామస్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. కొన్నేళ్ల క్రితం ఆలయ నిర్మాణానికి పూనుకున్న గ్రామపెద్దలు కొన్ని కారణాల వల్ల అర్ధంతరంగా నిలిపివేశారు. దానిని పూర్తి చేసేందుకు గ్రామస్తులు విరాళాలు సేకరణ చేపట్టారు. అందులో భాగంగా గ్రామానికి చెందిన ప్రకాశమ్మ అవ్వ రూ.50 వేలు నగదును తనవంతు సహాయంగా అందజేశారు. ఈ క్రమం లో మంగళవారం గ్రామపెద్దలు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ సావిత్రమ్మ, హనుమంతరెడ్డి తదితరులు పూజలు చేసి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు.

రహదారి మురుగుమయం


చెత్తాచెదారం పేరుకుపోయిన దృశ్యం


బేతపల్లిలో ప్రధాన రహదారిలో ప్రవహిస్తున్న మురుగు

దేవనకొండ: మండలంలోని బేతపల్లిలోని ప్రధాన రహదారి బురదమయంగా మారింది. నిత్యం మురుగునీరు ప్రధాన రహదారిపై పారు తుండడంతో అటుగా వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ప్రజలు ముక్కు మూసు కొని నడవాల్సిన పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. అలాగే గ్రామం లో ఎక్కడ పడితే అక్కడ చెత్తాచెదారాన్ని కుప్పలు కుప్పలుగా పోస్తున్నారు. దీనిని శుభ్రం చేసేం దుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు.

ఏప్రిల్ 15 నుంచి అఖిల భారత కిసాన్ మహాసభ


మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రామచంద్రయ్య

పత్తికొండ రూరల్ : దేశవ్యాప్తంగా రైతులపై ఉన్న అప్పులన్నింటినీ రద్దు చేయాలని కోరుతూ ఏప్రిల్ 15 నుంచి 17వరకు నాగపట్నంలో అఖిల భారత కిసాన్ మహాసభ నిర్వహించ తలపెట్టినట్లు ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రామచం ద్రయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగ న్నాథం తెలిపారు. మంగళవారం పత్తికొండలోని సీపీఐ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.రాజాసాహేబ్ అధ్యక్షతన ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్నదాతలు పండించిన పం ట ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టం తీసుకురా వాలని కోరారు. అంతేకాకుండా అతివృష్టి, అనావృ ష్టి వల్ల దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంపన్నగౌడు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, పత్తికొండ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఉమామహేశ్వర్, సురేంద్రకు మార్ తదితరులు పాల్గొన్నారు.

సారా తయారు చేస్తే పీడీ యాక్ట్

పత్తికొండ(తుగ్గలి) : సారా తయారీ మానుకోకపోతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ పత్తికొండ ఎక్సైజ్ సీఐ విశ్వేశ్వర రావు హెచ్చరించారు. ఎస్‌ఐ సాయిప్రవీణ్, సిబ్బం దితో కలిసి మంగళవారం పెండ్లిమాన్‌తండా శివా రులో నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించారు. సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 450 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీ, అమ్మకాలు మానుకోవాలని, సారా వల్ల కలిగే నష్టాలను వివరించారు.

విద్యుత్ వృథా..


పెనుమాడ గ్రామంలో నిత్యం వెలుగుతున్న విద్యుత్ బల్బులు

కృష్ణగిరి: మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ బల్బులు పగలు కూడా వెలుగుతున్నాయి. కొన్ని కాలనీల్లో వీధిలైట్లు లేక ప్రజలు చీకట్లో మగ్గుతుం డగా మరికొన్ని కొన్ని చోట్ల ఇలా విద్యుత్‌ను వృ థా చేస్తున్నారు. దీంతో గ్రామ పంచాయతీలపై అదనపు విద్యుత్ భారం పడుతోంది. పంచాయతీ అధికారులు స్పందించి వీధిలైట్లు సమయానుకూ లంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.